# బండలాగుడు పోటీలలో ప్రథమస్థానంలో నిలిచిన బిజినగెరి వృషభరాజములు



**పగిడ్యాల, మార్చి 31,ప్రభాతావర్త**

నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామములో రైతు సంఘం ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా అఖలభారత స్థాయిలో నాల్గుపండ్ల లోపు వృషభరాజముల బండలాగుడు పోటీలను సోమవారం టిడిపి నాయకులు ఇ.మద్దిలేటిగౌడు, భూషిగౌడు, సిఎం.సమీన్, కుమ్మరి గోవిందు ప్రారంభించారు. కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా బిజినిగెరికి చెందిన జమన్న వృషభరాజములు 15 నిముషాలకు 4800 అడుగుల దూరం బండను లాగి ప్రథమ స్థానంలో నిలిచింది. నంద్యాల జిల్లా కిష్ణగిరి మండలం పందిర్లపల్లెకు చెందిన చాంద్, బేతంచర్ల మండలం ముసలాయచెరుకు చెందిన పావుసాని వెంకటేశ్వర్లుకు చెందిన వృషభరాజములు 4500 అడుగుల దూరం బండను లాగి రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. నంద్యాల జిల్లా పెద్దపప్పూర్ మండలం సి. చిక్కెపల్లె కు చెందిన నంద్యాల రమాదేవి యాదవ్‌కు చెందిన వృషభరాజములు 4450.9 అడుగుల దూరం లాగి మూడవ స్థానంలో నిలిచాయి.కర్నూలు జిల్లా సి.బెల్‌గల్ మండలం యనగండ్ల భద్ర విజయభాస్కర్‌కు చెందిన వృషభరాజములు 4332 అడుగుల దూరం లాగి నాల్గవస్థానంలో నిలిచాయి. నంద్యాల జిల్లా బి.ఆత్మకూరు మండలం ద్వారకా నగర్ వి.సుధాకరెడ్డికి చెందిన వృషభరాజములు 4226.2 అడుగుల దూరం లాగి ఐదవ స్థానంలో నిలిచాయి. మొదటి బహుమతి రూ. 30 (దాతలు : కీ.శే.ఎన్. చిన్ననాగన్న గౌడు గారి కుమారుడు ఎన్. భాషిగౌడు రూ. 10వేలు, శ్రీరామ్ ఎజెన్సీ ప్రొ.రాంబాబు రూ. 10వేలు, 4వవార్డు సభ్యుడు కొమారి కళ్యాణి రూ. 5వేలు, ఎస్. వెంకటేశ్వర్లు రూ. 5వేలు) రెండవ బహుతి రూ. రూ. 20వేలు (దాతలు : ఎన్.గణపురం టి.రాజు రూ. 5 వేలు, యం.గణపురం బి.ప్రభాకరెడ్డి లక్ష్మీవర్ధి లైజర్స్ 5వేలు,బీరవోలు జయరాఘవ నాయుడు రూ. 5వేలు,లైన్‌మెన్ బొల్లవరం బిచ్చన్న రూ. 5వేలు) మూడవ బహుమతి రూ. 15వేలు (దాత : పెన్నా సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్) నాల్గవ బహుమతి రూ. 10వేలు (దాతలు : లక్కసాని విజయగౌడు రూ. 5వేలు, ఎస్.అర్జునరావు రూ.5 వేలు) ఐదవ బహుమతి రూ. 5వేలు (దాత : మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి గోవిందు) విజేతలైన వృష భరాజముల యజమానులకు దాతల చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు. ఈ వ్యాఖ్యాతగా అబ్దుల్ కలాం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంపిటిసి ఈడిగె గౌరమ్మ, ఇ.మద్దిలేటి గౌడు , సిఎం సమీన్, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి గోవిందు, అయ్యన్న , ఎస్ వంకటేశ్వర్లు, వార్డు సభ్యులు ఉశేనాలం, అర్జునరావు, నంద్యాల భూషిగౌడు, వెంకటేశ్వర్లు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

**– వక్ఫ్ ఆస్తుల బిల్లును వ్యతిరేకితిస్తూ నల్లబ్యాడ్జీలను కొట్టుకొని నిరసన**





**కోడుమూరు,మార్చి 31, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలో సోమవారం ఆయా గ్రామాలల్లో ఉన్న ఈద్గాల దగ్గర ముస్లీం సోదరులు ఘనంగా రంజాన్ పండుగ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల దగ్గర ముస్లీం సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలో రెండు చోట్ల ఏర్పాటు చేసిన ఈద్గాల దగ్గర ముస్లీం సోదరులు భక్తి శ్రద్ధలతో నవాజ్ నిర్వహించుకొని ఆ తరువాత ఒకరినొకరు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణంలో ఉన్న ముస్లీంలంతా భారీగా ఈద్గా దగ్గరకు చేరుకొని నవాజ్ చేసుకున్నారు. అయితే ఈ పవిత్ర పండుగ సందర్భంగా ముస్లీం సోదరులంతా చేతులకు నల్లబ్యాడ్జీలను కట్టుకొని నిరసన తెలిపారు. బిజెపి ప్రభుత్వం తలపెట్టిన వక్ఫ్ ఆస్తులను వేరు చేసేందుకు పార్లమెంట్‌లో పెట్టే బిల్లును తామంతా వ్యతిరేకితిస్తున్నామని ముస్లీంలు ప్రకటించారు. అనంతరం పట్టణంలో హిందు ముస్లీంలు ఒకరినొకరు అలింగనం చేసుకొని ఈదల్ ఫీతర్ మూబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# గూడూరులో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



**గూడూరు,మార్చి 31, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలో సోమవారం ముస్లీం సోదరులు ఘనంగా రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్ ్టణంలో ఉన్న 8 మసీదులకు సంబంధించిన ముస్లీం సోదరులంతా స్థానిక జామియా మసీద్ దగ్గరకు చేరుకొని అక్కడి నుంచి ఈద్గాకు వెళ్లి ప్రత్యేక ప్రార్థలను చేశారు. అనంతరం ముస్లీం సోదరులు కేంద్ర ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు బిల్లును ప్రవేశపెట్టే ఆలోచనను విరమించుకోవాలని నిరసిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలో ముస్లీం సోదరులంతా భారీగా తరలొచ్చారు. అనంతరం పట్టణంలో ముస్లీం సోదరులు ఒకరినొకరు ఈద్ ముబారక్ పండుగ శుభాకాంక్షలను తెలుపుకున్నారు.

# మండలవ్యాప్తంగా ఘనంగా రంజాన్ వేడుకలు

**– భక్తిశ్రద్ధలతో ముస్లీం సోదరుల ప్రార్థనలు**
**– ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లీం సోదరులు**
**– కిటకిటలాడిన ఈద్గాలు, మసీదులు**



**గడివేముల, మార్చి31, ప్రభాతవార్త;** గడివేముల మండల్యాప్తంగా రంజాన్ పండగను ముస్లీం సోదరులు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ముస్లీం సోదరులు చిన్నా పెద్దా తేడా లేకుండా నూతన దుస్తులు ధరించి ఈద్గాలు, మసీదుల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశరు. ముస్లీం మతపెద్దలు మౌలానా రంజాన్ విశిష్టత, అల్లా అనుగ్రహంపై ప్రత్యేక సందేశమిచ్చి ముస్లీంలచే రంజాన్ ప్రార్థనలు చేయించారు. రంజాన్ పర్వదినం ముస్లీంలందరికీ అత్యంత ప్రీతికరమైందని, ముఖ్యమైందని వారు పేర్కొన్నారు. పరమత సహనం పాటించి అందరితో సోదరభావంతో మెలగాలని సూచించారు. ఆత్మ సంతృప్తితో అల్లాను ప్రార్థిస్తే కష్టాలన్నీ తొలగి శుభం చేకూరుతుందని తెలిపారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం గతించిన తమ కుటుంబ సభ్యుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లీం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో నలుగురికి అంబేద్కర్ సేవా రత్న అవార్డు




**ఆలూరు,మార్చి 31,ప్రభాతవార్త:** ప్రతి ఏటా ఉగాది పురస్కార అంబేద్కర్ అవార్డు ఈ ఏడాది కర్నూలు జిల్లాలలో నలుగురుకి దక్కినట్లుగా మాలమహానాడు జాతీయయ వర్కింగ్ ప్రశిడెంట్ జైభీమ్ సాయిరాం తెలిపారు. సోమవారం తూరునాయుడు పాలెం టంగుటూరు మండలం ప్రకాశం జిల్లా పురస్కారాల అవార్డులను అందజేశారు. మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు మహానంది, ఆదోని డివిజన్ అధ్యక్షుడు ఎల్లప్ప, ఆలూరు మండల అధ్యక్షుడు మాలభరత్, మాలలరాష్ట్ర ఉద్యోగుల సంఘం మరియు రిపబ్లిక్ ఇన్‌పార్టీ ఆఫ్ ఇండియా దాసరి చెన్న కేశవులు, రాష్ట్ర ఉద్యోగుల అధ్యక్షుడు తుల్లిబిల్లి ఆశోక్‌బాబు అంబేద్కర్ సేవా రత్న అవార్డులను అందజేశారు. అవార్డు అందుకున్న వారిని స్తానిక మాలల సంఘం నాయకులు అభినంధనలు తెలిపారు.

# జిందాల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం, మంచినీరు పంపిణీ



**గడివేముల, మార్చి31, ప్రభాతవార్త;** గడివేములలోని శ్రీ మూల పెద్దమ్మ తల్లి జాతర సందర్భంగా సా ్థనిక జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆధ్వర్యంలో సోమవారంనాడు జాతరలో ఉచిత వైద్యశిబిరం, ఉచిత మంచినీటి పంపిణీ కార్యక్రమాన్ని ఆలయ ఫెస్టివల్ చైర్మన్ దేశం రమణారెడ్డి, మండల టీడీపీ నాయకులు దేశం నరేంద్రరెడ్డి, యువ నాయకులు దేశం శివనాగిరెడ్డి, ఆలయ ఈవో ఎస్.రామలింగారెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతరకు విచ్చేసిన భక్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గత పది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఉగాది మరుసటి రోజు జరిగే మూల పెద్దమ్మ తల్లి జాతరలో ఉచిత వైద్యశిబిరం, మంచినీటి పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిందాల్ యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ (జేఎస్‌డబ్ల్యూ) డిప్యూటీ మేనేజర్ వంశీ, డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ శరత్‌రెడ్డి, సీఎస్ఆర్ విజయలక్ష్మి, సీఎస్ఆర్ హెడ్ రవికుమార్, సీఎస్ఆర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# యువకులు దురలవాట్లకు దూరంగా ఉండండి



**హోళగుంద మార్చి 31, ప్రభాతవార్త :** ముస్లిం యువతీ, యువకులు దురలవాట్లకు దూరంగా ఉండాలని మోలివి హబీబుల్లా జామయి అన్నారు ఈ సందర్భంగా సోమవారం ఆహలె హదీస్, ఆలేసున్నతుల్ జమాత్, త బ్లిక్ జమాత్, దూదేకుల సున్ని జమాత్ మసీదుల నుండి ముస్లిం సోదరులు అల్లాను ప్రార్థిస్తూ పురవీధుల గుండా ఈదుగాకు చేరుకుని నమాజు చేశారు. అహలె హదీ స్ ఈదుగాలో మోల్వి హబీబుల్లా జామయి ముస్లింలను ఉద్దేశించి ప్రసంగిస్తూ యువతీ ,యువకులు నమాజ్, రోజా, హజ్ తోపాటు దైవచింతలతో మెలగాలని కోరారు. యువకులు మట్కా, గుట్కా, సారా, గంజాయి, గ్యాంబ్లింగ్ వంటి దురలవాట్లకు దూరంగా ఉండి సమస్త సమాజం, నవ సమాజం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచ శాంతి తో పాటు దేశంలో శాంతి నేలకొల్పడానికి అందరూ ఏకంగా ఉండాలని దేశాభివృద్ధికి కష్టపడాలని విజ్ఞప్తి చేశారు. యువత చెడుదోవ పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని అలాగే నిగా పెట్టాలని పేదరిక నిర్మూలన కోసం అందరూ సహకరించాలని ఉపదేశించారు. దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యంతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు కళకళలాడాలని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం పొందాలని, వృద్ధులు , తల్లిదండ్రులు, గురువులు, పెద్దలపట్ల గౌరవభావంతో చూడాలని ఉపదేశించారు. దేశ సమగ్రతకు కట్టుబడి ఉండాలని కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జీవించాలని అన్నారు. దానధర్మాలు, పేదరిక నిర్మూలన చేయడం దేశమే రంజాన్ పండుగ సారాంశం అని పేర్కొన్నారు. యువకుల చెడుదొ వ వల్ల కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయ ని పిల్లలు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన చెందారు. ఈదుగా ప్రార్థనల్లో ఆయా మసీదుల ముత వల్లీలు, పేస్ మాములు, మాజన్ లు ముస్లిం మత పెద్దలు, ముస్లిం మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రార్థన చేశారు. ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆ లింగనం చేసుకుని రంజాన్ పండుగ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. డి.ఎస్.పి వెంకట్రామయ్య, సీఐ రవిశంకర్ రెడ్డి, ఎస్సై దిలీప్ కుమార్ భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. గజ్జహల్లి, వంద వాగాలి, ఇంగళదహాల్, ఎల్లార్తి, హెబ్బటం, ఎండి హల్లి, సులువాయి, నెరనికి, తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరిపారు రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు మసీదులను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు ముతవల్లిలను, ఇమామ్, మోజనులను శాలువా కప్పి పూలమాలలు వేసి ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు

# భక్తి శ్రద్దలతో రంజాన్ పర్వదినం



**కొత్తపల్లె, మార్చి 31, ప్రభాతవార్త:**

ముస్లీం సోదరులు రంజాన్‌మాసం అంతా ఉపవాసాలతో ప్రతే ్యక ప్రార్థనల అనంతరం జరుపుకునే రంజాన్ పర్వదినాన్ని సోమవారం మండలంలోని అయా గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో జరుపుకునా ్నరు. దుద్యాల, కొక్కెరంచ, ఎదురుపాడు, శివపురం, ముసలిమడుగు, ఎ ద్రమఠం, గువ్వలకుంట, జి వీరాపురం గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని ఈద్గాలు, మస్జీదులలో ప్రత్యేక ప్రార్థనలతో రంజాన్‌ను ముస్లీంలు జరుపుకున్నారు. నూతన వస్త్రాలను ధరించి ఒకరినొకరు అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లీం సంఘాల నిరసన

**– పాలస్తీనాకు సంఘీభావం –ఎస్ డి పి ఐ జాతీయ అధ్యక్షుడి ఫైజి విడుదలకు డిమాండ్**



**వెలుగోడు, మార్చి 31, ప్రభాతవార్త:** పార్లమెంటులో వక్ఫ్‌బోర్డు బిల్లు సవరణ చట్టంను వ్యతిరేకిస్తు పాలస్తీనాకు సంఘీభావం తెలుపుతూ ఎస్‌డిపిఐ జాతీయ అధ్యక్షుడు ఎం కె ఫౌజి విడుదల చేయాలంటూ నల్లబ్యాడ్జీలను ధరించి ఈదుల్ ఫితర్ సందర ్భంగా సోమవారం ఎస్ డి పి ఐ మరియు ముస్లీం సంఘాలు శాంతియుతంగా నిరసన తెలిపాయి. నాయకులు మాట్లాడుతూ పార్లమెంటులో ముస్లీం వర్గాలకు నష్టం వాటిల్లేలా వక్ ్ఫబోర్డు సవరణ చట్టాన్ని తీసుకురావడం దురదృష్టకరం అన్నారు. ముస్లీం మనోభావాలు దెబ్బతినకుండా ఎన్‌డిఏ ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు సవనణ చట్టాన్ని వెంటనే ఉపసంహారించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ డి పి ఐ అంజుమన్ నాయకులు, మతపెద్దలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# కొత్తూరులో వైభవంగా గ్రామోత్సవం..




**పాణ్యం మార్చి 31 ప్రభాతవార్త :** మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి సోమవారం ఘనంగా గ్రామోత్స వం నిర్వహించినట్లు ఆలయ అధికారి రామకృష్ణ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తెల్లవారుజామున మంత్ర సూక్తంతో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరిగిందన్నారు అనంతరం శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్స వ మూర్తులను గ్రామ పురవీధుల గుండా నెల్లూరి కళాకారులచే కోలాటాలను నిర్వహిం చామన్నారు ఈ కార్యక్రమంలో అర్చకులు కంపమల్ల పుల్లయ్య స్వామి వీరయ్య స్వామి నారాయణస్వామి సురేష్ శర్మలు గ్రామ పెద్దలు మిలటరీ సుబ్బారెడ్డి కృష్ణారెడ్డి బీరం శివరామిరెడ్డి పురుషోత్తం రెడ్డి ఉత్స వ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వేతన జీవులకు నిరాశ మిగిల్చిన ఉగాది,రంజాన్



**ఆదోని మార్చి 31 ప్రభాతవార్త :** ఎస్టీయూ రాష్ట్ర పురపాలక కన్వీనర్ జి.వీరచంద్ర యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి 9 నెలలు అయినప్పటికీ డీఏలు, పీఆర్సీ, మధ్యంతర భృతి పై బడ్జెట్ లో లోను,కేబినెట్ సమావేశాల్లో ప్రభుత్వ ప్రకటన వస్తుందేమోనని వేతన జీవులంతా ఎదురుచూశారు, రాలేదని ఉగాది కానుక గా అయినా తమ ఆశలు నెరవేరతాయని ఆశపడ్డారు కానీ డీఏలు, పిఆర్సీ, మధ్యంతర భృతి ప్రకటన కోసం వేచి ఉన్న వేతన జీవులకు ఈ ఉగాది ,రంజాన్ కూడా నిరాశే మిగిల్చిపోయిందని,ఇప్పటికైనా డీఏ లు,పిఆర్సీ ,మధ్యంతర భృతి పై ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

# యువతకు పవన్ ఒక ఇన్స్పిరేషన్.

**: కానిస్టేబుల్ కుమారుడు గ్రూప్లో 1లో ర్యాంక్.**



**ఆదోని రూరల్ మార్చి 31 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 1 జనరల్ ర్యాంక్ లో 25 వ ర్యాంక్ సాధించిన పాలమూరు జిల్లా కొత్తకోట మండలం వడ్డేవాట గ్రామానికి చెందిన మండ్ల పుష్పలత ,్నమడ్ల వెంకటస్వామి (కానిస్టేబుల్) కుమారుడు పవన్ కుమార్ మండ్ల ను మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర నాయకులు. ఉపేంద్ర నాయుడు,సురేష్ నాయడు,కుమార స్వామి నాయుడు కలిసి అభినందించారు.. వాల్మీకి యువతకు పవన్ కుమార్ ఒక ఇన్స్పిరేషన్ అని, సామాన్య కానిస్టేబుల్ కుటుంబం నుంచి వచ్చిన పవన్ కుమార్ గ్రూప్ 1 లో బి సి ఎ లో రెండవ ర్యాంక్ సాధించడం జరిగింది ఆయనను గ్రామ పెద్దలు , తల్లి తండ్రులు. మిత్రులు ,అందరూ ఆనందం వ్యక్తం చేసారు

# పేదలకు సాయం చేసిన వారే.. అల్లాహ్ కు ఇష్టమైన వారు



**చిప్పగిరి , మార్చి, 31, ప్రభాతవార్త**

పేదలకు సహాయం చేసే వారంటే అల్లాహ్ కు అమితమైన ఇష్టమని సయ్యద్ షా వంశీయులు సయ్యద్ అర్షద్ ఖాదిరి అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా బాగ్దాది రహమతుల్లా సయ్యద్ షా సుల్తాన్ మొహిద్దిన్ ఖాదిరి దర్గా వద్ద ఉన్న ఈద్గాలో ఆయన ముస్లింలను ఉద్దేశించి సోమవారం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాహ్ ఇచ్చిన సంపదలో కొంత భాగాన్ని పేదల కోసం ఖర్చు పెట్టాలని ఆయన కోరారు. పేదల ఆకలి విలువ తెలియాలని అల్లాహ్ రోజాను ప్రసాదించాలని ఆయన వివరించారు. ఖురాన్, నమాజ్, రోజా, పిత్రా, జకాత్ అల్లాహ్ ముస్లిం లకు ఇచ్చిన వరమన్నారు. రంజాన్ నమాజ్ అనంతరం సత్తార్ హాజీ ఖాదిరి, భంభం సాహెబ్ దర్గాలు, బాబా ఫక్రుద్దీన్ మకాన్ లో సలాంలు, ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ షా వంశీయులు డాక్టర్ సయ్యద్ అరిఫుద్దీన్ ఖాదిరి, మండల కో ఆప్షన్ సభ్యుడు ముట్టాల్ సర్వర్ ఖాన్, ముల్లా పెద్ద సత్తార్ వలి, గుడ్డం టిప్పు సుల్తాన్, అంగిడి ఉసేని, రాంపేట శర్మస్ వలి, ఎం లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన పొట్టేళ్ల పందెం పోటీలు



**కోడుమూరు,మార్చి 31,ప్రభాతవార్త :**

కోడుమూరు హంద్రీ నది ఒడ్డున వెలసిన శ్రీ వల్లేలాంబ దేవి తిరుణాలను పురస్కరించుకొని సోమవారం నిర్వహించిన పొట్టేళ్ల పందెం పోటీలు ఎంతో అలరించాయి. ఈ వేడుకలను తిలకించేందుకు పట్టణ ప్రజలు భారీగా తరలొచ్చారు. అనంతరం జరిగిన పోటీలకు ఆయా ప్రాంతాల నుంచి పొట్టేలను పందెం పోటీలకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జరిగిన పోటీలల్లో మొదటి స్థానంను గుంతకల్లు గ్రామానికి చెందిన మీసాల మామ పొట్టేళ్లు సంపాదించుకుంది. అలాగే రెండవ స్థానంను రాయన్ గ్రూప్ వెంకటాపురం,4వ స్థానంను లడ్డూ ముదుములగుర్తి,5వ స్థానంను కూడా రాయన్ గ్రూప్ వెంకటాపురం పొట్టేళ్లు సంపాదించుకున్నాయి. వీటికి నిర్వాహకులు నగదు బహుమతులను అందజేశారు. అదే విధంగా ఇక్కడ నిర్వహించిన ముగ్గుల పోటీలు,చిన్నారుల నృత్య ప్రదర్శనలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ పోటీలల్లో కూడా నిర్వాహకులు విజేతలకు ప్రొత్సా హక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహకులు బి.రఘునాథ్‌రెడ్డి,క్రిష్టారెడ్డి,రవికుమార్‌రెడ్డి,రవి కాశన్న,శ్రీను, హనుమంతు, గోవర్ధన్, సాలన్న, రాఘవేంద్ర,పరమేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



**ఉయ్యాలవాడ, మార్చి 31, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్నిగ్రామాల్లోని ముస్లీం సోదరులు సోమవారం ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నట్లు మతపెద్దలు తెలిపారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ఇస్లాం మతాన్ని అనుసరించే ముస్లీంలు జరుపుకునే ప్రధాన పండుగల్లో రంజాన్ అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఈపండుగను రామదాసు ఈద్‌ఉల్ ఫితర్ అనికూడ అంటారు. రంజాన్ అనేది ఒకమాసం పేరు. రంజాన్ ఈమాసాన్ని ఎంతో పవిత్రంగా ముస్లీంలు భావిస్తారు. కాబట్టి ఈనెలను రంజాన్ నెల అంటారని వారు తెలిపారు. ముస్లీంలు రంజాన్‌మాసం నెలను అనుసరించి సంవత ్సరం క్యాలెండర్ మొదలు అవుతుందన్నారు. నెలంతా ఉపవాసాలు ఉండి చివరి రోజు మసీదుకు వెళ్లి భక్తిశ్రద్ధలతో నమాజ్ చేసుకుంటారని వారు తెలిపారు. రంజాన్, ఉగాది పండుగలు రెండు ఒకేసారి జరుపుకోవడం హిందూ ముస్లీంలు అన్నదమ్ములు అని చెప్పుకోవడానికి ఇది ఒక గొప్పనిదర్శనంగా చెప్పుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉయ్యాలవాడ మండల ఎస్ ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈదుల్ ఫితర్



**చాగలమర్రి, మార్చి 31, ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మండలంలో ఈదుల్‌ఫితర్ వేడుకలను ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. స్థానిక ఆరబ్ మసీదు నుంచి ముస్లిం సోదరులు తస్వీ చదువుకుంటూ ఆర్‌టిసి బస్టాండు సమీపంలోని రహదారి ప్రక్కన ఉన్న ఈద్గా వద్దకు చేరుకుని ఈదుల్‌ఫితర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహింగరు. అనంతరం మతపెద్దలు రంజాన్ మాసం యొక్క విశిష్టత ఉపావాసాల ప్రత్యేకత గురించి వివరించారు. పలువురు ప్రజాప్రతినిధులు, పురప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రాజకీయాలకు అతీతంగా ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ముస్లిం సోదరులకు నియోజకవర్గ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ, భార్గవ్‌రామ్ దంపతులు, యువనేత భూమాజగత్‌విఖ్యాతరెడ్డిలు ఈద్‌ముబారక్ తెలియజేశారు.

# యా అల్లాహ్.. తేరా రహీమ్‌వో..

**- రంజాన్ సందేశమిచ్చిన మత గురువులు, పెద్దలు..**
**- రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మురళీమోహన్‌రెడ్డి..**



**కోసిగి, మార్చి 31 ప్రభాతవార్త**
'యా అల్లాహ్..తేరా రహీమ్ వో కరం హమ్‌పర్ బర్సా..నర్‌య తక్దీర్.. అల్లాహో అక్బర్'..! అంటూ ముస్లీం సోదరులు సామూహికంగా ప్రార్థించారు..మానవ జన్మ తీసుకున్న ప్రతి ఒక్కరు తమతో పాటు సాటి మనిషిని కూడా సమానంగా భావిస్తూ తనకు తోచినంతలో, కలిగినంతలో వారి జీవన యానానికి సహాయపడాలన్నదే రంజాన్ పండుగ మనకిచ్చే స్ఫూర్తి అని ముస్లీం మత పెద్దలు, మౌలానాలు రంజాన్ సందేశం ఇచ్చారు.. సంవత్సరంలో వచ్చే పండుగల్లో ముస్లీం సోదరులకు ప్రధానమైన రంజాన్ పండుగను జిల్లా వ్యాప్తంగా ముస్లీంలు సోమవారం సంతోషంగా జరుపుకున్నారు.. గత నెల రోజులుగా ఉపవాసాలు ఉంటున్న వారు రంజాన్ సందర్భంగా ఉపవాసాల దీక్షలను విరమించారు..ఇక ఉదయాన్నే లేచి చక్కగా స్నానమాచరించి నూతన వస్త్రాలు ధరించి భక్తి శ్రద్దలతో ఈద్గా మైదానాలు, మసీదుల్లో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్నారు.. పరస్పర ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.. పరమత సౌభ్రాతృత్వాన్ని చాటి చెబుతూ ఇతర మతాలలో ఉంటున్న తమ స్నేహితులు, ఆత్మీయులకు మిఠాయిలు, ఆహారాలు పంపించి పండుగ ఆనందాలను వారితో పంచుకున్నారు.. జిల్లా వ్యాప్తంగా జరిగిన రంజాన్ వేడుకల సందర్భంగా నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొని వేలాది మంది ముస్లీంలను ఉద్దేశించి మత గురువులు మాట్లాడుతూ ప్రతి ముస్లీం పవిత్రమైన జీవితాన్ని గడపాలన్నారు..ఏది వచ్చినా అంతా అల్లా దయ మాత్రమే అని చెప్పిన వారు తమకు లభించిన దానిలో సాటి మనుషులకు సహాయపడడం అలవాటుగా చేసుకోవాలన్నారు.. రంజాన్ పండుగ క్రమశిక్షణతో పాటు సహాయ పడడాన్ని గుర్తు చేస్తుందన్నారు.. అల్లాహ్ మానవాళికి ఇచ్చిన ఉపవాసాల ఆదేశాలతో సన్మార్గంలో నడిచి, దురాచారాలకు, దురాలోచనలకు స్వస్తి పలికి అల్లాహ్ అనుగ్రహం పొంది నరకాగ్ని నుంచి విముక్తి పొందాలని స్వర్గప్రాప్తికి అర్హులు కావాలన్నదే ఆ దేవుడి ఆకాంక్షగా ఉన్నదని వివరించారు.. అంతేకాక దానానికి, సహనానికి ఈ రంజాన్ ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరు ఇతరులకు సహాయం చేసే వారిగా ఉండాలని, ఈ రంజాన్‌లో నిరుపేదలు కూడా ఆనందంగా ఉండాలనే ఉద్దేశ్యంతో వారికి వస్త్ర, దాన్య, నగదులను దానం చేయాలన్నారు. అలాగే నమాజ్ చేయడం వల్ల మనసు ప్రశాంతత కలుగుతుందని, దీంతో మోక్షం పొందడానికి అవకాశం ఉందన్నారు.

కోసిగిలోని ఉరుకుంద రోడ్డులో ఉన్న ఈద్గాలో జరిగిన రంజాన్ వేడుకల్లో మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి పాల్గొని ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే ఎంపీపీ లవకుశ ఈరన్న, వైకాపా మండల అధ్యక్షులు బెట్టన్నగౌడ్, నాయకులు నాడుగేని నాగరాజుబుల్లినరసింహులు, వెంకటేశ్, ముస్లీం మైనార్టీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు, ముస్లీం పెద్దలు, ముస్లీం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**పాములపాడు (రూరల్), మార్చి 31, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలోని వివిధ గ్రామాల్లో, మండల కేంద్రంలో ముస్లీం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ముస్లీం సోదరులు పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో గత ముప్పైరోజులుగా ఉపవాసాలు ఉండి ప్రార్థనలునిర్వహించారు. రంజాన్ పండుగ రోజు కొత్త దుస్తులు ధరించి ఈద్గాల వద్దకు వెళ్లి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల ప్రజలకు అందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన అన్నాచెల్లెలు

**ఆలూరు రూరల్, మార్చి 31, ప్రభాతవార్త**



కఠోరదీక్షతో 30రోజులు ఉపవాసాలు చేపట్టి నమాజులు చేస్తే మహమ్మద్‌ప్రవక్త కృపకు పాత్రులవుతారని దాదాకలందర్ సోమవారం పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ఇఫ్తార్‌విందులు ఏర్పాటుచేసుకుంటూ సర్వమత సౌభ్రాతృత్వంతో ఉండే పండగనే రంజాన్ అని అంటారన్నారు. రంజాన్ నమాజ్‌తో పుణ్యఫలాలకు మార్గం సుగమం అవుతుందని, ముస్లిం సోదరులందరు నమాజ్ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడు సర్వమానవాళిపై నుండి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అయితే అన్నాచెల్లెలు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరినీ ఆకట్టుకున్నారు.

## మండల అభివృద్దికి కృషి చేస్తాం ఎం.పి.పి.



**తుగ్గలి, మార్చి 31, ప్రభాతవార్త:**
తుగ్గలి మండలం అభివృద్దికి శక్తి వంచన లేకుండా నూతనంగా ఎం.పి.పి.గా ఎంపిక అయిన రామాంజినమ్మ,హనుమంతు తెలిపారు. సోమవారం వైసిపి నాయకులతో కలిసి పత్తికొండ పట్టణంలోని ఎస్.ఆర్.స్వగృహానికి వెళ్ళి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కెడిసిసి బ్యాంకక్ మాజీ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ ఎం.పి.పి.నాగరత్నమ్మ దంపతులను శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎం.పి.పి. ప్రజా ప్రతినిధుల సహాయయ సహాకారంతో మండలంలోని అన్ని గ్రామాల అభివృద్దికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు శ్రీరంగడు, సోమశేఖర్,తుగ్గలి మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి,నాయకులు బసిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, టైలర్ వెంకటేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ కేశవరెడి,ఎంపిటిసి కృష్ణారెడ్డి,మాజీ ఎం.పి.టి.సి.వేణు.వార్డు మెంబర్లు టైలర్ రంగన్న, కాలాస్త్రీ, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీం వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా నిరసన



**పాములపాడు (రూరల్), మార్చి 31, ప్రభాతవార్తః** ముస్లీం వక్ఫ చట్ట సవరణకు వ్యతిరేకంగా మైనార్టీలు సోమవారం నిరసన తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్దకు ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ర్యాలీగా వచ్చి ప్రధాన రహదారిపై నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ముస్లీం మత గురువులు సుభాన్, అరిఫ్, నూర్ బాషా, మైనార్టీ సంక్షేమ మండల అధ్యక్షులు మౌలా ఉశేన్‌లు మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు సవరణ చట్టాన్ని తక్షణ రద్దుచేయాలన్నారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో బిల్లుకు వ్యతిరేకంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలన్నారు. లేనిపక్షంలో మైనార్టీలు అందోళన చేపడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో మైనార్టీ నాయకులు కాశీం, నబి రసూల్, మా బాషా, ఇస్మాయిల్, అన్వర్, మహమ్మద్ గనీ, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## రాంపురం కొట్టాలలో ఘనంగా రంజాన్ వేడుకలు



**తుగ్గలి, మార్చి 31, ప్రభాతవార్త:** మండల పరిదిలోని రాంపురం కొట్టాల గ్రామంలో సోమవారం రంజాన్ పండుగ వేడుకలను అత్యంత భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో మతపెద్ద అనీఫ్ మాట్లాడుతు రంజాన్ పండుగ సంధర్భంగా ముస్లీంలు పరమ పవిత్రంగా నెల రోజులు ఉపవాసాలు, ఐదు పూటల నమాజ్‌తో అల్లాను ఆరాదీస్తూ తమతో పాటు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఒకరినొకరను అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ లడ్డాకమల్‌బాష, సయ్యద్‌మున్నా, టిడిపి నాయకులు ఇస్మాయిల్, మాజీ జడ్పీకో-ఆప్సన్ మెంబర్ నబిరసూల్,రాతన సర్పంచ్ అన్వర్, సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రజల సహకారానికి కృతజ్ఞతలు

**- రూ.71.47 కోట్లు దాటిన ఆస్తి, ఖాళీ స్థలం పన్నులు**

**కర్నూలు మున్సిపల్, మార్చి 31, ప్రభాతవార్తః**



నగరాభివృద్ధికి పన్నులు చెల్లించి సహకరించాలని నగర పాలక సంస్థ పిలుపునకు స్పందించి అత్యధిక సంఖ్యలో బకాయిదారులు పన్నులు చెల్లించిన బకాయిదారులందరికి నగరపాలక మేనేజర్ ఎన్ చిన్నరాముడు, ఆర్వో ఇజ్రాయేలు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం వారు నగర కార్యాలయంలో పన్ను వసూలు కేంద్రంతో పాటు సీ క్యాంపు బాలాజీ నగర్ కర్నూలు వార్డు కార్యాలయంలో ఉన్న ప్రత్యేక కౌంటర్లను పరిశీలించారు. ఈసందర్భంగా మేనేజర్, ఆర్వోలు మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేనంతగా రూ.71.47 కోట్లు ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు వసూలు అవడం నగర పాలక యంత్రాంగాన్ని సరికొత్త ఉత్సాన్ని నింపిందన్నారు. అలాగే తాగునీటి కొళాయిల చార్జీలు రూ.7.76 కోట్లు పన్నులు వసూలు చేయడం జరిగిందన్నారు.

## మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు..

**- ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్న ముస్లీం సోదరులు**



**హాలహర్వి, మార్చి31, ప్రభాతవార్త;** మండలంలోని చింతకుంట, గూళ్యం, కామినహాల్ తదితర గ్రామాల్లో సోమవారం రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లీం సోదరులు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ర్యాలీగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీం మతగురువు అక్బర్ మాట్లాడుతూ జకాత్ పేరుతో సాటివారిని ఆదుకునే దయాగుణం ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. అల్లా చూపిన మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని తెలిపారు. అందరిపై అల్లా దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు.

## ఘనంగా వసంతోత్సవం

**హాలహర్వి, మార్చి31, ప్రభాతవార్త;** మండలంలో ఉగాది పండగ సందర్భంగా సోమవారం వసంతోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బాపురం, గూళ్యం, హాలహర్వి, చింతకుంట తదితర గ్రామాల్లో ఉగాది పండగను పురస్కరించుకుని యువకులు రంగులు పూసుకుంటూ చిందులు వేస్తూ ఆనందోత్సవాల మధ్య గడిపారు.



## పాణ్యం ఎమ్మెల్యేను కలిసిన నాల్గవ పట్టణ సిఐ

**కల్లూరు, మార్చి 31, ప్రభాతవార్తః**



కర్నూలు నాల్గవ పట్టణ సిఐ మధుసూదన్ గౌడ్ మరియు ఎస్ఐలు చంద్రశేఖర్‌రెడ్డి, గోపినాథ్‌లు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మరియు ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ గౌరు వెంకటరెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పలు అంశాలపై శాంతి భద్రతలపై చర్చించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వసంత వేడుకల్లో ఇరువర్గాల ఘర్షణ

**-ముగ్గురికి గాయాలు**



**ఆలూరు రూరల్, మార్చి 31, ప్రభాతవార్త :** మండలంలోని మరకట్టు గ్రామంలో ఉగాది పండుగ పర్వదినాన సోమవారం వసంతవేడుకలో ఇరు సామాజిక వర్గాల మద్య ఘర్షణ చోటుచేసుకుంది. గతంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో ఇరుసమాజిక వర్గాల మధ్య విభేదాలున్నాయి. వసంతోత్సవంలో భాగంగా గ్రామంలోని సర్వప్ప దేవాలయం వద్ద ఉండగా ఒక సామాజిక వర్గానికి చెందిన వారు గొడపడ్డారు. దీంతో ఇరు సామాజిక వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న సిఐ రవిశంకరరెడ్డి, ఎస్ఐ మహమ్మద్‌లు గ్రామానికి చేరుకుని శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. ముందుజాగ్రత్త చర్యగా గ్రామంలో పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. ఘర్షణలో గాయపడిన ముగ్గురిని ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## భక్తిశ్రద్దలతో ముగిసిన (రంజాన్) ఈద్ ఉల్‌ఫితర్ వేడుకలు

**కోవెలకుంట్ల, మార్చి 31, ప్రభాతవార్త**



ముస్లీంలు పరమ పవిత్రంగ జరుపుకునే రంజాన్ పర్వదినము వేడుకలు కోవెలకుంట్ల పట్టణంలో సోమవారము అత్యంత భక్తిశ్రద్దలతో ముగిశాయి .నెల రోజుల సాటు ఎంతో నిష్టతో కఠోర దీక్షతో ఉపవాసలు ఉండిన ముస్లీం సోదరులకు అదవారము సాయంత్రము నెల వంక కనిపించడము ఉపవాస దీక్షలు విరమించారు. అనంతరము సోమవారము ఈద్గాలో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. సామూహిక ప్రార్థనలతో మశీదులో ఈద్గాల్లో అద్యాత్మిక వాతావరణము కొట్టివచ్చినట్లు కనిపించింది. సోమవారము ఉదయం 9గంటలకే ముస్లీం సోదరులు నూతన వస్త్రాలు దరించిపెద్దఎత్తున ఈద్గాకు తరలి రావడము జరిగింది. ప్రార్థనల అనంతరము పేద దనిక తారతమ్యం లేకుండా సహృదయం, సద్భావనముతో ప్రతి ఒక్కరు అలింగనము చేసకుని ఈద్ ఉల్ ఫితర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మశీదులో మతపెద్దలు హిందూ ముస్లీం సోదరులు త్రపి ఒక్కరు మతసామరస్యాన్ని కాపాడుతూ అన్నదమ్ములా కలిసి మెలసి జీవించాని సందేశాన్ని ఇచ్చారు.

## భక్తిశ్రద్దలతో రంజాన్ వేడుకలు



**రుద్రవరం, మార్చి 31, ప్రభాతవార్త**
మండలకేంద్రమైన రుద్రవరంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో రంజాన్ పండుగను సంబరంగా భక్తిశ్రద్దలతో సోమవారం ముస్లింలు జరుపుకొన్నారు. అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠోర ఉపవాసదీక్షలు చేపట్టి ఐదుపూటల నమాజ్ చేసుకుంటూ ఖురాన్ పఠనం చేస్తూ ఆధ్యాత్మిక చింతనతో గడిపి నెలవంక కనబడగానే ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద హాఫీస్ రంజాన్ మాసం ప్రాముఖ్యతను వివరించారు. ఎంతో పవిత్రంగా భావించే ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవించిందని, ప్రతి ఒక్కరు మహమ్మద్‌ప్రవక్త సూచించిన మార్గంలో నడవాలని, పేదలకు చేతనైనంత సహాయం చేయాలని సూచించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

## మండ్లెం దర్గా పీఠాధిపతి శ్రీ.శ్రీ.శ్రీకరీముల్లా ఖాద్రి ప్రత్యేక పూజలు

**నందికొట్కూరు, మార్చి 31, ప్రభాతవార్త:** ప్రముఖ సినీ గాయకుడు మండ్లెం దర్గా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరీముల్లా ఖాద్రి రంజాన్ పండుగ సంధర్భంగా సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రంజాన్ పండుగ ఉపవాసాల యొక్క విశిష్టతను వివరిస్తూ నియోజకవర్గ ప్రజలు అందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాను కోరుకున్నట్లుగా ఆయన తెలిపారు. ప్రస్తుతం ఆయన సినీ గాయకుడుగా కూడా కొనసగుతున్నారు.



## శ్రీరంగాపురంలో ఉత్కంఠభరితంగా సాగిన బండలాగుడు పోటీలు

**: రుద్రవరంలో హోరాహోరీగా బండలాగుడు పోటీలు**



**రుద్రవరం, మార్చి 31, ప్రభాతవార్త**
మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో బండలాగుడు పోటీలు హోరాహోరీగా, ఉత్కంఠభరితంగా సాగాయి. సోమవారం ఉగాది పండుగను పురస్కరించుకుని పోలేరమ్మ తిరుణాల నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు రెండు కేటగిరిలలో బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటిఇరోజైన సోమవవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 10జతల ఎద్దులకు బండలాగుడు పోటీలు నిర్వహించగా హోరాహోరీగా సాగాయి. నువ్వా నేనా అన్నరీతిలో సాగిన పోటీలు చూపరుల్లో ఉత్కంఠతను రేపాయి. ఈ బండలాగుడు పోటీల్లో విజేతలకు మొదటిబహుమతి రూ. 40వేలు, రెండవబహుమతి రూ. 30వేలు, మూడవబహుమతి రూ.20వేలు, నాలుగవ బహుమతి రూ.15వేలు, ఐదవబహుమతి రూ. 10వేలను గ్రామసర్పంచ్ నారాయణరెడ్డి, డీలరు నరసింహారెడ్డి, గ్రామపెద్దలు జల్లివెంకటరమణ, సాయిరెడ్డి, గ్రామకమిటీ సభ్యులు, గ్రామపెద్దలు బహుమతులను అందజేశారు. ఈపోటీలను తిలకించడానికి మండలంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. హాజరైన వారికి నిర్వాహకులు భోజనవసతి కల్పించారు.

## ఒకేరోజు రంజాన్,ఉగాది వేడుకలు

**- ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు**
**- రంగులు చల్లుకుంటూ ఉగాది వేడుకల్లో పాల్గొన్న హిందూ సోదరులు**

**పెద్దకడుబూరు, మార్చి 31, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన పెద్దకడుబూరులో సోమవారం ఒకేరోజు ముస్లింలు, హిందువులు వేరువేరుగా రంజాన్,ఉగాది వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. ముస్లింల ముఖ్యపండుగలో ఒకటైన రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు ఈద్గ దగ్గర ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని వేడుకలు జరుపుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ అల్లా దయతో రాష్ట్రం బాగుండాలని ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. రంజాన్ పండుగనుద్దేశించి ముస్లిం మతపెద్దలు ప్రత్యేక సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు టిడిపి,వైసిపి నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉగాది కనుమ వేడుకలను పెద్దకడుబూరులో రాజకీయ నాయకులు, యువత ఎంతో వైభవంగా జరుపుకున్నారు. ఉదయం నుండే ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఉగాది వేడుకలు చేసుకున్నారు. ఈ వేడుకల్లో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి,మల్లికార్జున,మీసేవ ఆంజనేయులు,అంజి,రెయిన్‌బో స్కూల్ కరస్పాండెంట్ గోవిందరెడ్డి,సొసైటీ కార్యదర్శి మురళీధర్‌రెడ్డి,జర్నలిస్టు సంఘం నాయకులు బొగ్గుల సోమన్న,జగదప్ప పుల్లయ్య,బొగ్గుల ఈరన్న,మంచోది రాజు తదితరులు గ్రామ ప్రధాన వీధుల్లో ప్రజలకు రంగులు చల్లుతూ ఉగాది వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే గ్రామంలో యువకులు డిజె వాహనంతో డ్యాన్స్‌లు చేస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా ఉగాది వేడుకలు జరుపుకున్నారు. ఒకేరోజు ముస్లిం,హిందువులు రంజాన్,ఉగాది వేడుకలను ఎంతో సామరస్యంగా జరుపుకోవడం శుభపరిణామమని గ్రామ పెద్దలు తెలిపారు.



## బంగారు పతకం సాధించిన ఎస్ ఆర్ కళాశాల విద్యార్థిని

**కర్నూలు విద్య, మార్చి 31, ప్రభాతవార్తః**



రాష్ట్రస్థాయి తైకా ఒండో పోటీల్లో ఎస్ ఆర్ విద్యార్థిని బంగారు పతకం సాధించింది. గుంటూరు జిల్లా తెనాలిలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి అస్మిత్ ఖేలో ఇండియా జూనియర్ అండర్-49 కేజి విభాగంలో ఎస్ ఆర్ కళాశాల విద్యార్థిని సుగంధిని బంగారు పతకం సాధించడం పట్ల ఎస్ ఆర్ కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. విద్యార్థినిని మరియు కోచ్ షబ్బీర్ హుశేన్‌ను కళాశాలలో తోటి విద్యార్థుల మరియు తల్లిదండ్రుల సమక్షంలో ఎస్ ఆర్ కళాశాల కర్నూలు బోనాల్ ఇంచార్జీ రఘువీర్ మరియు ప్రిన్సిపాల్ ఘనంగా సత్కరించారు.

## ఘనంగా హోళీ వేడుకలు

**ఆలూరు రూరల్, మార్చి 31, ప్రభాతవార్త**



ఆలూరు పట్టణం కోటవీధిలో ఉగాది పండుగను పురస్కరించుకుని మరుసటి దినమైన సోమవారం హోళీ పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు ఉల్లాసంగా పాలొన్నారు. కోటవీధిలో వీరభద్రస్వామి ఆలయం దగ్గర యువకులు ఉట్టికట్టి ఉట్టి కొట్టడానికి పోటీపడ్డారు. ఈ ఉత్సవాన్ని భారీగా కోటవీధిలోని మహిళలు, యువకులు తిలకించారు. ఈ కార్యక్రమంలో యువకులు వీరేష్, వినోద్, వేమారెడ్డి, ప్రియ, శివ, తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో మజ్జిగ బాటిళ్లు పంపిణీ

**నంద్యాల, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిధి**



ప్రముఖ శైవక్షేత్రమైన మహానందిలో ఉగాది పండును పురస్కరించుకుని క్షేత్రానికి వచ్చే కర్నాటక, మహారాష్ట్ర భక్తుల సౌకర్యార్థం ఆలయ కార్య నిర్వహణాధికారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఆదివారం చల్లటి మజ్జిగ, వాటర్ బాటిల్స్‌ను ఉచితదర్శనం, క్యూలైన్‌లు, దర్శనం అనంతరం భక్తులకు బయటకు వెళ్ల మార్గంలో ఏర్పాటుచేశారు. మజ్జిగ వితరణకు నంద్యాల కల్లూరి రామలింగారెడ్డి, ఎస్‌సి. మోహన్‌రెడ్డి(రోటరీక్లబ్ అధ్యక్షులు), బాలకృష్ణ(రోటరీక్లబ్ కార్యదర్శి), శివరామక్రిష్ణ(కోవెలకుంట్ల వీరభద్ర సప్లయిర్స్)మజ్జిగ వితరణకు సహకరించిన దాతలని దేవస్థానం వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఎఇఒ మధు, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ అన్నప్రసాద వితరణ

**ఆలూరు రూరల్, మార్చి 31, ప్రభాతవార్త :**



ఆలూరు పట్టణం అరికేరి రోడ్డులో మరసమ్మటం వద్ద రంజాన్ సందర్భంగా నిరుపేద కుటుంబాలకు, సాధువులకు రెహమాన్, శివప్రసాద్‌లు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా రెహమాన్ మాట్లాడుతూ తాను ఈ పండుగను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నానన్నారు. అయితే ఆకలితో అలమటించే నిరుపేద కుటుంబాలకు తోచిన సాయం చేయాలన్నది ప్రధాన ధ్యేయమన్నారు. ఇందులో భాగంగా మతపెద్దలు, గురువుల సూచన మేరకు అన్నప్రసాద వితరణ నిర్వహించినట్లు రెహమాన్ తెలిపారు.

## పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**: డి.ఎస్.పి సిఐ ఎస్సైలను సన్మానించిన టిడిపి నాయకులు**

**హోళగుంద, మార్చి 31 ప్రభాతవార్త :** మండలంలోని ప్రతి ఒక్కరు రంజాన్ మరియు ఉగాది పండుగలను ప్రశాంతమైన వాతావరణం లో సోదర భావంతో పండగలను జరిగినందుకు సహకరించిన గ్రామ పెద్దలకు యువకులకు పోలీస్ సిబ్బందికి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అనంతరం హోళగుంద మండల కేంద్రానికి విచ్చేసిన పత్తికొండ డివిజన్ డిఎస్పి వెంకటరామయ్యను తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకటరామయ్య ఆలూరు సిఐ రవిశంకర్ రెడ్డి లను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. రంజాన్ మరియు ఉగాది పండుగలను ప్రశాంతంగా జరుపుకునేలా చర్యలు తీసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తోక వెంకటేష్, రాము, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మూల పెద్దమ్మ జాతరలో పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే దంపతులు

**- పెద్దమ్మ తల్లికి ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు**
**- ఘనంగా ప్రారంభమైన మూల పెద్దమ్మ జాతర**



**గడివేముల, మార్చి31, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో శ్రీ మూల పెదద్మ్మ అమ్మవారిని జాతర సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు టీడీపీ పార్టీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డిలు సోమవారంనాడు దర్శించుకున్నారు. మూల పెద్దమ్మ తల్లి అమ్మవారి జాతరలో పాల్గొని అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, ఆలయ ఫెస్టివల్ కమిటీ చైర్మన్ దేశం రమణారెడ్డి, నరేంద్రరెడ్డి, యువ నాయకులు శివనాగిరెడ్డి, చిందుకూరు సర్పంచ్ అనసూయమ్మ, సుభద్రమ్మ, హైమావవ తమ్మ, వడ్డు లక్ష్మిదేవి, దుర్వేశి విజయభాస్కర్ యాదవ్, పంట రామచంద్రారెడ్డి, పంట దిలీప్‌కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ జమాల్‌బాషా, ఐటీడీపీ బీవీఎన్ రాజు, ఐటీడీపీ బాబునాయక్, వెంకటకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**- ఘనంగా ప్రారంభమైన.. మూల పెద్దమ్మ జాతర**

అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ గడివేముల మూల పెద్దమ్మ. ఆమెనే భూలోకంలో జగన్మాత అని ప్రజల విశ్వాసం. అందుకే గడివేములలోని శ్రీ మూల పెద్దమ్మ తల్లి భక్తుల పాలిట కొంగు బంగారమై విరాజిల్లుతోంది. అమ్మవారిని నమ్మి అవివాహితులు దర్శిస్తే వివాహం జరుగుతుందని, సంతానం లేని వారు దర్శిస్తే సంతానం కలుగుతుందని, అనారోగ్య సమస్యలు ఉన్నవారు దర్శివస్తే ఆరోగ్యం మెరుగు పడుతుందని, భక్తుల యొక్క నమ్మకం. మండలకేంద్రమైన గడివేములలో శ్రీ మూలపెద్దమ్మ తల్లి దేవస్థానంలో సోమవారంనాడు అమ్మవారి జాతర ఉత్స వాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విశ్వావసు నామ సంవత్స రం విదియ సోమ వారంనాడు దేవస్థానం వారిచే అమ్మవారికి ఆకుపూజ, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం వాల్మీకులందరూ మూల పెద్దమ్మతల్లి ఆలయం నుంచి బయలుదేరి స్థానిక రామన్న బావి వద్దకు వెళ్లారు. అనంతరం అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అలాగే ఎప్పటిలాగే ఆనవాయితీ ప్రకారం రాత్రి 8 గంటల సమయంలో వాల్మీకులు, పిల్లలు, పెద్దలు, మహిళలు, యువత యువకులు తమ ఇంటి వద్ద నుంచి బయలుదేరి మేళతాళాల నడుమ భక్తిశ్రద్ధలతో బోనం కుండలతో బయలుదేరి అమ్మవారిని దర్శించుకున్నారు. జాతరకు ఉమ్మడి జిల్లాల నుంచేగాక ఇతర జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా క్యూలైన్‌లలో సమస్యలు తలెత్తకుండా ఆలయ ఈవో ఎస్.రామలింగారెడ్డి, ఆలయ ఫెస్టివల్ చైర్మన్ దేశం రమణారెడ్డి, ఆలయ ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది ప్రత్యేకంగా క్యూలైన్లను ఏర్పాటు చేశారు. పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి జాతర సందర్భంగా గడివేములలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా భారీ వాహనాలను దారి మళ్లించే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టారు. పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

# రంజాన్ తోఫా కిట్లను పంపిణీచేసిన మంత్రి ఎన్ఎండి.ఫరూక్



**నంద్యాల, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిధి** నంద్యాలలోని వేలాదిమంది ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ,మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలోని వేలాది నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం(రాజ్‌టాకీస్ నందు) మంత్రి ఎన్ఎండి.ఫరూక్ చేతులమీదుగా సొంతనిధులతో రంజాన్ తోఫా కిట్లను అందజేసి మానవతా ధృక్పథాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండలం, నంద్యాల మండలం, నంద్యాల పట్టణ పరిధిలోని ముస్లిం కుటుంబాలకు తోఫాను అందజేశారు. తద్వారా నంద్యాల నియోజకవర్గంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఈ రంజాన్ మరింత ప్రత్యేకమైంది. ఈ తోఫాలో ఒక నెలకు సరిపడ 10 రకాల నిత్యావసర సరుకులు ఉండగా, వేలాది మందది లబ్ధిదారులకు అందజేయడం ద్వారా రాష్ట్ర మంత్రి ఎన్ఎండి.ఫరూక్ కుటుంబం ముస్లిం సోదరుల ముఖాల్లో చిరునవ్వును నింపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న ఎమ్మెల్సీ.. ప్రమాణస్వీకారానికి తరలిరండి

**- తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు బిటి నాయుడు ఆహ్వానం**



**కర్నూలు హాస్పిటల్, మార్చి 31, ప్రభాతవార్తః** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, నవ్యాంధ్రప్రదేశ్ రూపకర్త, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ పెద్దల ఆశీస్సులతో ఏప్రిల్ 2న మధ్యాహ్నం వెలగపూడి అమరావతి అసెంబ్లీ హాల్‌లో ఎమ్మెల్సీగా రెండవసారి ప్రమాణస్వీకారం చేయనున్నట్లు బిటి నాయుడు తెలిపారు. ఈకార్యక్రమానికి కర్నూలు జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులైన మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, నియోజకవర్గాల ఇంచార్జీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, 2024లో పార్టీ తరుపున పోటీచేసిన నాయకులు, రాష్ట్రస్థాయి, జిలా స్థాయి, ప్రభుత్వ పదవులు పొందిన వారు పార్టీ పదవుల్లో ఉన్నవారు. కార్పొరేషన్ చైర్మను లు, డైరెక్టర్లు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయి మీ యొక్క ఆశీస్సులను అందించి ఆశీర్వాదించాల్సిందిగా మనసూ ర్తిగా విజ్ఞప్తి చేయుచున్నాను.

## టిడిపి జెండాను పీకేసిన దుండగులు

**- కట్టను ధ్వంసంచేసి ఎత్తుకెళ్ళిన వ్యక్తులు**
**- కేసు నమోదు చేసిన పోలీసులు**




**మంత్రాలయం,మార్చి 31,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలీస్ స్టేషన్ పరిధిలోని బూదూరు గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు టిడిపి జెండాను ఎత్తుకెళ్ళారు.గ్రామంలోని ఎస్‌సి కాలనీలో నూతనంగా నిర్మించిన టిడిపి దిమ్మెను ధ్వంసంచేసి,జెండాను ఎత్తుకెళ్ళారు.ఈసంఘటన రాత్రి సమయంలో జరిగినట్లు పోలీసులు తెలుసుకున్నారు. సమాచారం తెలుసుకున్న మంత్రాలయం సిఐ రామాంజులు ఎస్ఐ శివాంజిల్ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. మంత్రాలయం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.త్వరలోనే ని ందితులను పట్టుకొని శిక్షిస్తామని పోలీసులు తెలియజేశారు.

## మిడుతూరులో భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదినం



**మిడుతూరు మార్చి 31 ప్రభాతవార్త:** మిడుతూరు మండలంలో రంజాన్ పండుగ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. నెల రోజులుగా ఉపవాసాలు ఉంటూ ప్రతినిత్యం ప్రార్థనలు చేస్తూ ఎంతో నిష్టతో నెల రోజులు భక్తితో శ్రద్ధలతో చేసుకున్న పండుగను రంజాన్ పండుగ రోజు ఉదయం అందరూ కలిసి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేసి ఒకరినొకరు ఆలింగనం చేసుకుని తమ భక్తిని ప్రేమ అభిమానం పంచుకున్నారు. మిడుతూరులో పలువురు ముస్లిం సోదరులు మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, టిడిపి నాయకులు పెద్దలు కాతా రాముల రెడ్డిని కలిసి తమ పండుగ సంబరాలను పంచుకున్నారు.

## జిల్లా జనసేనపార్టీ అధ్యక్షుడిని కలిసిన

**: ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరునారాయణ**



**ఆలూరు రూరల్, మార్చి 31, ప్రభాతవార్త** ఆలూరు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గుమ మ్మనూరు నారాయణ కర్నూలులో సోమవారం జనసేపార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణ అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరులో రైతు సంబరాలు

**- వృషభరాజములకు బలప్రదర్శన పోటీలు**

**బనగానపల్లె, మార్చి31, ప్రభాతవార్త:** మండలంలోని టంగుటూరు పెద్దమ్మ జాతర 16వ రోజు సందర్భంగా ఏప్రిల్ 2వ తేదిన గ్రామంలో రైతు సంబరాలు నిర్వహించనున్నట్లు పెద్దమ్మ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సంబరాల్లో భాగంగా వృషభరాజములకు బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన వృషభాలకు ఏడు స్థాయిలో బహుమతులు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలను రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభిస్తారని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అదే విధంగా ఈ పోటీలకు ఆరు పాలపండ్ల సైజు ఉన్న వృషభాలకు మాత్రమే పోటీల్లో పాల్గొనే అర్హత ఉన్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# మనుషులపై వాలాలంటే దోమలకు ధైర్యముండాలి

**- శాస్త్రవేత్తల వినూత్నప్రయోగం**

**నంద్యాల, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిధి** మలేరియా దోమలకు నిటిసినోన్ ఔషధంతో చెక్‌పెట్టవచ్చునని శాస్త్రవేత్తలు అంటున్నారు. చెక్‌నిటిసినోన్ వాడే రోగులపై జరిపిన పరిశోధనలో పురోగతి సాధించారు. ఆ ఔషధం వాడే వ్యక్తుల రక్తం దోమలకు విషం అని తేల్చారు. నిటిసినోన్ వల్ల మనుషులకు, పర్యావరణానికి ఎలాంటి ముప్పులేదని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. దోమలు వివిధ రకాల వ్యాధులను వ్యాప్తి చేస్తూ లక్షలాదిమంది ప్రాణాలను హరిస్తున్నాయి. అవి ఎక్కడో ఒక చోట కాకుండ ప్రతి ప్రదేశంలోను ఉంటూ మనుషుల రక్తాన్ని పీలుస్తున్నాయి. అయితే ఇక దోమలు మన దరి చేరాలన్నా మన రక్తం తాగాలన్నా భయపడేలా శాస్త్రవేత్తలు సరికొత్త అస్త్రాన్ని అభివృద్ధి చేశారు.



మలేరియా దోమలకు మన రక్తంతోనే చెక్‌పెట్టే ఒక విధానాన్ని కనుగొన్నారు. మలేరియా వ్యాధికి కారణమైన దోమలకు మనుషుల రక్తాన్ని విషంగా మారే విషయంలో వారు ముందడుగు వేశారు. నిటిసినోన్ ఔషధాన్ని మన రక్తంలోనికి ఎక్కించడం ద్వారా ఆ రక్తం దోమలకు విషంగా మారుతుందని ఒక అధ్యయనంలో వెల్లడైంది. నిటిసినోన్ సాధారణ అరుదైన జన్యుపరమైన వ్యాధుల చికిత్సలో ఉపయోగిస్తారు. ఈ ఔషధం దోమలకు ప్రాణాంతకంగా మారుతుందని పరిశోధనలో తేలింది. ఈ ఔషధాన్ని వాడుతున్న రోగులపై జరిపిన పరిశోధనలో ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. నిటిసినోన్ రోగుల జీవక్రియకు మాత్రం విఘాతం కలిగిస్తుందని, ఫలితంగా ఆ దోమలు 12గంటల్లోనే మరణిస్తున్నాయని గుర్తించారు. నిటిసినోన్ చాలా కాలం పాటు ప్రభావవంతంగా ఉంటుందని, దీని వల్ల మనుషులకు, పర్యావరణానికి ఎటువంటి హానిలేదని శాస్త్రవేత్తలు పునరుద్ఘాటించారు.

## కొలిచేవారికి కొంగుబంగారం శ్రీ గిడ్డాంజనేయస్వామి

**- తారాపురంలో వైభవంగా రథోత్సవ వేడుకలు**
**- భారీ సంఖ్యలో హాజరైన భక్తులు**




**పెద్దకడుబూరు,మార్చి 31,ప్రభాతవార్త :** మండల పరిధిలో తారాపురం గ్రామంలో వెలసిన శ్రీ గిడ్డాంజనేయస్వామి రథో త్సవ వేడుకలు సోమవారం సాయంత్రం భక్తులు వైభవంగా జరుపుకున్నారు. కొలిచే వారికి కొంగుబంగారంగా పేరు ప్రఖ్యాతలు గాంచడంతో స్వాముల వారి రథోత్సవ వేడుకలు చూడడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వేడుకల సందర్భంగా స్వాముల వారికి భక్తులు ఉదయం నుండే వివిధ రకాల పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. స్వాముల వారిని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తనయుడు ప్రదీప్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తంరెడ్డి,మండల కన్వినర్ రామ్మోహన్‌రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,టిడిపి మండల కన్వినర్ బసలదొడ్డి ఈరన్న తదితరులు శ్రీ గిడ్డాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. సాయంత్రం స్వాముల వారిని ప్రత్యేకంగా అలంకరించి రథోత్సవంపైకి తీసుకొచ్చి ఆలయ పూజారులు నాగరాజుస్వామి, హనుమేష్ స్వామి, బసవరాజు స్వామి,గిరీష్ స్వాములు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వేలాదిమంది భక్తుల హర్షధ్వనుల మధ్య రథోత్సవాన్ని లాగారు. రథోత్సవ వేడుకల సందర్భంగా భక్తులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి,వైసిపి నాయకలు, ప్రజా ప్రతినిధులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి సాయికుమార్,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ భరత్ కుమార్ కౌశిక్,ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఈదుల్ ఫితర్ వేడుకలు



**నంద్యాల టెక్కె, 31 మార్చి, ప్రభాతవార్త:** నెలరోజుల కఠోర ఉపవాస దీక్షల అనంతరం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఈదుల్ ఫితర్ (రంజాన్)పండుగను సోమవారం నంద్యాల పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. నంద్యాల పట్టణంలోని పలు ఈద్గాలలో ఏర్పాటు చేసిన ప్రార్థనల్లో పెద్దఎత్తున ముస్లిం సోదరులు పాల్గొని ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్‌ముబారక్ తెలుపుకున్నారు. ప్రభుత్వ డిగ్రీ సమీపంలోని దర్గా, భీమవరం రస్తా, ఎస్సార్బీసీ రహదారి, తిక్కస్వామి దర్గాల వద్ద ముస్లిం సోదరులు పెద్దఎత్తున పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్సీ ఇషాక్‌బాషా, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్, డా.ఎన్ఎండీ.నౌమాన్, మనియార్ ఖలీల్, ఆవాజ్ కమిటీ పట్టణ అధ్యక్షులు బాబుల్లా తదితరులు పాల్గొన్నారు.

## కళారత్న పత్తి ఓబులయ్యకు అభినందనలు

**- రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్**



**కర్నూలు విద్య, మార్చి 31, ప్రభాతవార్తః** విజయవాడలోని తమ్ములపల్లి కళాక్షేత్రంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నాటక రంగ విభాగంలో కళా రత్న అవార్డును పొందిన టీజీవి కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్యకు రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అభినందలు తెలిపారు. టీజీవి కళాక్షేత్రం నాటక రంగానికి ఎన్నోసేవలు అందిస్తుందని ఈసందర్భంగా టీజీ వెంకటేష్ అన్నారు. పత్తి ఓబులయ్య సేవలకు గుర్తింపుగా ముఖ్యమంత్రి కళారత్న బిరుదుతో పాటు హంస అవార్డు అందించారన్నారు. పత్తి ఓబులయ్య భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని టీజీ కోరారు. టీజీవి కార్యాలయంలో జరిగిన ఈకార్యక్రమంలో కళాకారులు వివి రమణారెడ్డి, రాజశేఖర్, రాజారత్నం, కృష్ణ, శ్రీనివాసరెడ్డి, గాండ్ల లక్ష్మన్న, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో.. కన్నడిగుల ఉగాది బ్రహ్మోత్సవాలు.. విజయవంతం

**: ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా**
**4 రోజులు శ్రీశైలంలోనే పర్యవేక్షణ**
**: ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ సేవలు**



**ఆత్మకూరు మార్చి31, ప్రభాతవార్త:** నల్లమల కొండల్లో వెలిసిన కన్నడిగుల ఆడపడుచు భ్రమరాంబికా దేవికి శ్రీశైలం పుణ్యక్షేత్రంలో జరిగే ఉగాది బ్రహ్మోత్స వాలకు పుట్టింటి ఆడపడుచులు చీర సారె తో దాదాపు నెల రోజులపాటు నల్లమల్ల అటవీ ప్రాంతం మీదుగా దాదాపు 45 కీ మీటర్లు పాదయాత్రగా తరలివెళ్లి కన్నడిగులు మొక్కులు తెచ్చుకున్నారు శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సాధించేందుకు నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రానా ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ అధికారుల పర్యవేక్షణలో దాదాపు వారం రోజులపాటు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక చొరవ తీసుకున్నారు శ్రీశైలం పుణ్యక్షేత్రానికి కర్ణాటక మహారాష్ట్రకు చెందిన పలువురు ప్రముఖులకు ప్రత్యేక పోలీస్ సేవలు అందించారు ముఖ్యంగా కర్ణాటక గవర్నర్ పర్యటనను విజయవంతంగా కొనసాగించారు నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రానా విధులు నిర్వహించినప్పటి నుంచి ఇప్పటివరకు ముఖ్యమైన ప్రముఖులవే శ్రీశైలం పర్యటన కొనసాగుతోంది జిల్లా ఎస్పీ విధి నిర్వహణలో శాంతి భద్రతలకు ఎప్పటికప్పుడు సిబ్బందితో కలిసి పలు అంశాలు చర్చించి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నారు దేశంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీశైలం పుణ్యక్షేత్రానికి భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దర్శన భాగ్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర గవర్నర్, మరియు ఎన్నో చాలెంజ్ వివిపి దర్శనాలకు వస్తున్న ప్రముఖులకు ఎన్నో సేవల్ని అందిస్తున్నారు ముఖ్యంగా మహాశివరాత్రి పండుగను పురస్కరించుకునేందుకు వస్తున్న శివ భక్తులకు శ్రీశైలం పుణ్యక్షేత్రం పరిధిలో ట్రాఫిక్ నియంత్రణపై ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ ప్రత్యేక పోలీస్ సేవల్ని అందించారు ఉగాది పర్వదినం సందర్భంగా కన్నడిగుల ఆడపడుచు అయిన భ్రమరాంబిక దేవికి మహారాష్ట్ర కర్ణాటక నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి తమ కోరికలు మొక్కులు చెల్లించుకున్నారు నంద్యాల జిల్లా పరిధిలోని శ్రీశైలం పుణ్యక్షేత్రంలో ఆత్మకూరు పోలీస్లు వారం రోజులపాటు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపచారు నల్లమల్ల ఘాట్ రోడ్లో ట్రాఫిక్ జాముకు అంతరాయం ఏర్పడకుండా జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ముందస్తు ప్రణాళికతో సిబ్బందికి ఆదేశాలు జారీ చేసి నాలుగు రోజులపాటు శ్రీశైలంలోనే ఉగాది పండుగను పురస్కరించుకొని శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించారు ఏది ఏమైనప్పటికీ శ్రీశైలం నియోజకవర్గం లో జరిగిన పెద్ద కార్యక్రమాలను పోలీసులు ఛాలెంజిగా తీసుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తిరగకుండా దిగ్విజయంగా నంద్యాల జిల్లా పోలీసులు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ పరివేక్షణలో అన్ని విజయాలే కొనసాగించారు

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న టిడిపి ఇంఛార్జ్

**- రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రాఘవేంద్రరెడ్డి**
**- రాఘవేంద్రరెడికి ఘనసన్మానం**



**మంత్రాలయం,మార్చి 31,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో జరిగిన ముస్లిం సోదరుల పవిత్ర పర్వదినమైన ర ంజాన్ వేడుకల్లో సోమవారం మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు.ముస్లిం సోదరులు ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈద్ ముబారక్ అంటూ అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆలింగనం చేసుకొని ఈ రంజాన్ మీకు అన్నివిధాలా మేలు కలిగించాలని కోరారు.అనంతరం ముస్లిం సోదరులు రాఘవేంద్రరెడ్డికి ప్రత్యేక పూలమాల,దుశ్శాలువా కప్పి సన్మానించారు.అదేవిధంగా మండల పరిధిలోని కాచాపురం, రచ్చుమర్రి, మాలపల్లి, సింగరాజనహళ్ళి, వగరూరు,వి.తిమ్మాపురం,బూదూరు,సూగూరు,చిలకలడోణ,కల్లుదేవకంట,చెట్నహళ్ళి,మంత్రాలయం తదితర గ్రామాల్లో ఈ రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.మా దేశాన్ని,రాష్ట్రాన్ని అన్నివిధాలా కాపాడాలని అల్లాను వేడుకున్నారు.మంత్రాలయం సిఐ రామాంజులు,ఎస్ఐలు శివాంజిల్,విజయ్‌కుమార్ ఆధ్వర్యం లో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## భక్తిశ్రర్ధలతో ముగిసిన.. రంజాన్ వేడుకలు



**నంద్యాల, మార్చి 31,ప్రభాతవార్తప్రతినిధి** జిల్లా వ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఎంతో భక్తి శ్రర్ధలతో ముగిశాయి. నెల రోజుల పాటు ఎంతో నిష్టతో ఉపవాస దీక్షలు చేసిన ముస్లీం సోదరులుఅదివారము నెల వంక రాకతో దీక్షలను విరమించారు అనంతరము చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరు కలిసి ఈదుగా వద్ద ప్రార్థనలో పాల్గొన్నారు.అనంతరము అత్మసమ్మెళము చేసుకున్నారు. నంద్యాల వద్ద మాజీ మున్సుపల్ చైర్మన్ నౌమాన్, యంయల్‌ఎసి ఇస్సాకు బాషలు ఒకరినొకరు అత్మీయ సమ్మెళము చేసుకున్నారు.అలాగే జిల్లా వ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## నేడు మంత్రి బిసి అమడాలకురాక



**కోవెలకుంట్ల, మార్చి 31,ప్రభాతవార్త** రాష్ట్ర రోడ్డుభవనాలు, పెట్టుబడులు, మౌళికవసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అమడాలకు వస్తున్నట్లు మండల పార్టి అధ్యక్షులు బోయమద్దిలేటి చెప్పారు.సోమవారము సాయంత్రము అయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న యన్‌టిఆర్ భరోసా పింఛనుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి బిసి జనార్ధనరెడ్డి హాజరు అవుతున్నుట్లు చెప్పారు మంగళవారము ఉదయం 8గంటలకుయ మంత్రి అమడాలకు చేరుకుంటారని చెప్పారు. కావున మండలంలోనిపార్టి కార్యకర్తలు,అదికారులు హాజరు కావాలని అయన కోరారు.

## ప్రముఖ క్షేత్రాలను దర్శించుకున్న లోకాయుక్త జస్టిస్



**కొత్తపల్లె, మార్చి 31, ప్రభాతవార్తః** ఉగాది పురస్కరించుకొని సంగమేశ్వరం క్షేత్రాన్ని కొలనుభారతి క్షేత్రాన్ని సోమవారం కర్నూలు లోకాయుక్త జస్టిస్ రజని దంపతులు దర్శించుకున్నారు. వారికి సంమేశ్వరం ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం విశేష పూజలు నిర్వహించి ఆలయ విశిష్టత గురించి వివరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్య క్రమంలో రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.